# ఎన్సైక్లో పిడియా



మొవ్వా బాబూరావు

"గుడ్ మార్నింగ్ సార్" ఎయిర్ కండిషన్డ్ రూంలో అడుగుపెడుతూ అన్నాడు సుబ్బారావు.

"వెరీ గుడ్ మార్నింగ్. ప్లీజ్ టేక్ యువర్ సీట్" ఆదరంగా ఆహ్వానించాడు త్రిమూర్తులలో ఒకరు.

మొదలుపెడదామా అన్నట్లు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు ఇంటర్వ్యూ చేసే త్రిమూర్తులు.

ఒక చిన్న సైజ్ ఆవలింత ఆవలించి "వాటిజ్ ది డెప్త్ ఆఫ్ పసిఫిక్ ఓషన్" ఈ క్వొశ్చెన్ ఎంతమందికో వేసీవేసీ టయర్ అయిపోయినట్లు ఫీలయిపోతున్నాగు మధ్యగా కూర్చున్న పైదొర

"ఐదు లక్షల తొంభైవేల మూడొందల ఐదు" ఒకే మాడ్యులేషన్లో కచ్చితంగా చెప్పేసాడు సుబ్రావ్.

"లెంగ్త్ ?"

"పదివేల రెండొందల ఇరవై మైళ్ళు సార్" ఎటువంటి ఆలోచనా ఆలోచించకుండా ఆశువులా వల్లించేసాడు.

"సౌత్ ఆఫ్రికాలోని ఓ చిన్న ఊరు పేరు చెప్పగలరా ?"

"పీకీ సార్ ! ఆ ఊరి జనాభా కేవలం ఐదొందల చిల్లరే!" తడుముకోకుండా చెప్పేసాడు

"అలాగే సౌత్ కొరియాలోని ఓ నదిపేరు చెప్పండి ?"

"సౌకానది సార్ ! ఆ నది నీళ్ళు మన కొబ్బరి నీళ్లలా ఉంటాయి" రెడీమేడ్ రిప్లై వచ్చింది సుబ్బారావు నోటనుంచి.

వీడిపని ఇలా ఉందా అని అనుకున్నారో ఏమో ? ఇంటర్వ్యూ అధికారులు జనరల్ నాలెడ్జి క్వొశ్చెన్స్ వేయటంలో మరింత విజృంభించారు.



సంతానము, గర్భాశయ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవచికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు

**సరోజ నర్సింగ్ హోమ్,**

డాక్టర్ యన్. సరోజిని,

**H.O.** కొత్తపేట చౌకు, విజయవాడ—1

బ్రాంచి శీలంవారివీధి,జిన్నాటవర్,గుంటూరు



**సినీతారలు**

మీకు నచ్చే నలుగురి తారల సెక్సీ ఫొటోసెట్ 10 రూ.
మీరు మెచ్చే ఒక నటి.నటుడి ఫొటో సెట్ 5 రూ.
నటీనటుల అడ్రసులుగలడైరీ 2రూ.
కావలసినవారు M.O.చేయండి.

**వై.కె.మూర్తి**

బాసంవారివీధి విజయవాడ.2.



**మీకు బేబి/బాబు కావాలా**



ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష సంధ్యాదోష నివారణా నిపుణులు * ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం,**

రామాలయం వీధి, తెనాలి—2 | 5 వలైను, కేదారేశ్వరపేట, విజయవాడ—3


# ఎన్‌సైక్లోపిడియా!

"చైనాలో ఎరిపంట ఎక్కడ అధికశాతం తక్కువగా పండుతుంది ?"

"చింగియా—చింగియాలో సార్! అక్కడ వరి ఒకటినుంచి రెండున్నర శాతమే పండుతుంది మావో ఒకసారి అక్కడికి వెళ్లి పరిస్థితి తెలుసుకుని ఎంతగానో విచారించాడుకూడా!"

త్రిమూర్తుల తల తిరిగిపోతోంది సుబ్బారావు ఒకపట్టాన తమకి దొరకటం లేదని వర్రీ అయిపోతున్నారు సుబ్బారావుని ఎలా అయిన ఒక దారిన తేవాలని తెగ ప్రయత్నిస్తున్నారు

"భారత దేశంలో ఎక్కువగా దొరికే దేమిటి ?"

"చెత్త సార్. 1981 సంవత్సరపునాటి లెక్కల్నిబట్టి చూస్తే నూరుకోట్ల టన్నుల చెత్త పోగయిందని అంచనా. ఏయిటీటూలో మరింత ఎక్కువైందని అంటున్నారు"

"మీరుండండి. వీణ్ణి నేను ఎలా బోల్తా కొట్టిస్తానో చూస్తూండండి" చివరగా కూర్చున్న బట్టతలాయన సుబ్బారావుపై లంకించుకున్నాడు.

"ఆ మిస్టర్ సుబ్బారావు! అమెరికా ప్రెసిడెంట్ భవనం వైట్‌హౌస్ ఎంట్రెన్స్ దగ్గిర ఎన్ని స్టెయిర్స్ ఉన్నాయో చెప్పగలవా ?"

"నూటయాభై రెండు మెట్లు సార్. క్రింద రెండు మెట్లు ఈ మధ్యన పాడయిపోతే మళ్ళీ కట్టించారు. పాలరాతితోనే సార్!"

"1947 నాటికి ఇథోపియా జనాభా ఎంత ?"

"యూ మీన్ మనకి స్వాతంత్ర్యం వచ్చినప్పటికా సార్ ?"

'యా!'

"ఐదు లక్షల రెండు వందల నలభై సార్ అప్పటికీ, ఇప్పటికీ అంటే ముప్పయి అయిదేళ్ళకి వాళ్ళ జనాభా మరో లక్ష మాత్రమే పెరిగింది! రియల్లీ ఇటీజ్ ఎ గ్రేట్ థింగ్ కద్సార్ ?"

"ఎక్సాట్లీ" నీళ్ళు నములుతూ అన్నాడు బట్టతల దొర

ఇహ ఇలా వీడ్ని కొశ్చెన్స్‌వేస్తే లాభంలేదు నేనే వీడికి సరైన మొగుణ్ణనుకుంటూ గొంతు సవరించుకున్నాడు ఉలెన్ సూటులో ఉన్న మరో అధికారి.

"నయాగార జలపాతంలో ఉన్న చేప పేరు ఐమీన్ ఫిష్ పేరు చెప్పగలవా ?" మిగిలిన ఇద్దరివైపు ఓ చిన్నసైడ్ పోజిచ్చి సుబ్బారావుని ప్రశ్నించాడు

"క్యాన్ డ్రింక్లీ వెల్‌స్లీ సార్! లార్డ్ కర్జన్ ఈ పేరు ఆ చేపకు 1936లో పెట్టాడు సార్ ఈ చేప పొడవు."

"ఓకే దట్సాల్! వెరీగుడ్ అమెజాన్ నదికి ఉపనది ఏది ? దాని వైశాల్యమెంత ?"

"నుజామా సార్! పదహేనువేల చదరపు అడుగులు దానికి మరో ఉపనది కూడా ఉంది సార్ మెంజానది సార్"

ముగ్గురూ నిశ్చేష్టులై సుబ్బారావు వంకె చూస్తున్నారు గుడ్లప్పగించుకోని ఇహ ముగ్గురు కలవకపోతే కొంపలు మునిగేటట్లున్నాయి అనుకున్నట్లున్నారు ఒకేసారి సుబ్బారావు మీద విరుచుకు పడ్డారు

"ఫాస్ఫరస్ పెంటాక్సయిడ్‌కి నైట్రిక్ ఏసిడ్ కలిపితే వాటీజ్ ది రియాక్షన్"

"నైట్రిక్ పెంటాక్సయిడ్ ఫాం అవుతుంది సార్ మన ఎరువులలో ఇది ఎక్కువగా ఉపయోగిస్తారు సార్!"

"వాటార్ ది డైమన్షన్స్ ఆఫ్ చార్మినార్ ?"

"500 × 250 × 200 ఫీట్ సార్!"

"గాలిలో గాని, ఎండలో గాని ఆరేస్తే బట్టలు ఐమీన్ తడసిన బట్టలు ఆరుతాయి కారణం ?"

"గాలిలో, ఎండలో క్సింకీ అనే వాయువు ఉంటుంది. దాన్ని బట్టే ఈ చర్య జరుగుతుంది మనం నిత్యజీవితంలో ఇదిచూస్తూంటాం సార్"

త్రిమూర్తులు విసిగిపోయారు

"మీరు ఫాలో అయ్యే జనరల్ నాలెడ్జి బుక్ పేరు ?" కుతూహలంగా అడిగారు

"ఎన్‌సైక్లోపిడియా వాల్యూం ఎయిట్! ఈ మధ్యనే గుయానా వాళ్ళు రిలీజ్ చేసారు"

"యూకెన్ గో" నీరసంగా అన్నారు ముగ్గురూ ముక్త కంఠంతో

సుబ్బారావు కాలర్ సవరించుకుంటూ బయట పడ్డాడు

"వెరీ ఇంట్రస్టింగ్ అండ్ ఇంటలిజంట్ ఫెలో! రియల్లీ హి ఈజ్ ఎ వర్దీ" తీర్మానించారు త్రిమూర్తులు

"దిస్ ఈజ్ ది కరక్టు ప్రొసీజర్ టు ఫేస్ సచ్ ఇంటర్వ్యూస్" తన సమయస్ఫూర్తికి తనే మెచ్చుకున్నాడు సుబ్బారావు ఆ తర్వాత ఇంటర్వ్యూ అధికారులు కూడా మెచ్చుకోలుగా సుబ్బారావుకి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ పంపించారు

రియల్లీ ఇటీస్ ఎ వర్దీ ఇంటర్వ్యూ ★


తాజా వార్తలకు

**ఆంధ్రపత్రిక దినపత్రిక**

చదవండి.